మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

హస్తం హవా..

- ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మెజార్టీ మున్సిపాలిటీలు కైవసం
- 14 మున్సిపాలిటీలు హస్తగతం
- రెండో స్థానానికి పరిమితం అయిన బిఆర్ఎస్
- వడ్డేపల్లి మున్సిపాలిటీలో సింహగర్జన
- కోస్గిలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో హస్తం పార్టీ హవా కొనసాగింది. 18 మున్సిపాలిటీలతో పాటు మహబూబ్‌నగర్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు శుక్రవారం వెలువడగా మెజారిటీ మున్సిపాలిటీ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకున్నది. 14 మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మెజారిటీ సాధించగా, బిఆర్ఎస్ ఒక స్థానం, బిజెపి ఒక స్థానం లో మున్సిపాలిటీలను కైవసం చేసుకున్నాయి. జోగులాంబ గద్వాల జిల్లాలోని వడ్డేపల్లి మున్సిపాలిటీలో 10 వార్డు స్థానాల్లో 8 స్థానాలను ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ సింహం గుర్తు అభ్యర్థులు గెలుపొందడం విశేషం. జిల్లాల వారీగా..వనపర్తి జిల్లాలోని

మొత్తం 80 మున్సిపాలిటీ స్థానాలకు గాను కాంగ్రెస్ 46 స్థానాల్లో విజయం సాధించగా బీఆర్ఎస్ 20 స్థానాలు, బిజెపి 9 స్థానాలకు పరిమితమైంది. ఆత్మకూరు, కొత్తకోట, పెబ్బేరు, వనపర్తి మున్సిపాలిటీలు కాంగ్రెస్ కైవసం అయ్యాయి. అమరచింతలో హంగు ఏర్పాటు అయ్యే అవకాశం ఉంది. గద్వాల జిల్లాలో 4 మున్సిపాలిటీలకు గాను రెండు బిఆర్ఎస్ కైవసం చేసుకోగా ఒకటి కాంగ్రెస్ ఒకటి ఏఐఎఫ్ బి కైవసం చేసుకున్నాయి. నాగర్ కర్నూల్ జిల్లాలోని మూడు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేసింది. కొల్లాపూర్, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీల లోని 65 స్థానాల్లో 45 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందగా 14 స్థానాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు, ఐదు స్థానాల్లో బిజెపి అభ్యర్థులు విజయం సాధించారు. నారాయణపేట జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలకు గాను మూడు మున్సిపాలిటీలు మద్దూరు, కోస్గి, మక్తల్ ను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగా ఒక స్థానంలో హంగు ఏర్పడే అవకాశం ఉన్నది. కోస్గి మున్సిపాలిటీలోని -మిగతా4లో..

మున్సిపాలిటీ	కాంగ్రెస్	బిఆర్ఎస్	బిజెపి	ఎంఐఎం	ఏఐఎఫ్‌బి	ఇతరులు	మొత్తం
మహబూబ్‌నగర్	30	14	06	03	00	05	58
దేవరకద్ర	06	04	01	00	00	01	12
భూత్పూర్	07	01	02	00	00	00	10
వనపర్తి	20	08	02	00	00	03	33
కొత్తకోట	10	03	01	00	00	01	15
పెబ్బేరు	07	05	00	00	00	00	12
అమరచింత	03	03	03	00	00	01	10
ఆత్మకూరు	06	01	03	00	00	00	10
గద్వాల	16	12	07	01	00	00	37
అయిజ	07	13	00	00	00	00	20
అలంపూర్	04	06	00	00	00	00	10
వడ్డేపల్లి	01	01	00	00	08	00	10
నాగర్ కర్నూల్	18	06	00	00	00	00	24
కొల్లాపూర్	16	03	00	00	00	00	19
కల్వకుర్తి	13	03	05	00	00	01	22
నారాయణపేట	07	02	11	02	00	00	24
మక్తల్	12	00	03	00	00	01	16
కోస్గి	16	00	00	00	00	00	16
మద్దూరు	09	06	01	00	00	00	16
మొత్తం	208	91	46	06	00	13	371

భూత్పూర్ మున్సిపల్ ఎన్నికల్లో భార్యాభర్తల గెలుపు

భూత్పూర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త : భూత్పూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ ఎన్నికల్లో భార్యాభర్తలు గెలుపొందారు. ఒకటో వార్డు రాందాస్ తండాకు చెందిన చైర్మన్ అభ్యర్థి ముడావత్ బాలకోట్(బాలు) ఎనిమిదోవార్డు నుంచి గెలుపొందగా, ఆయనసతీమణి ముడావత్ మాధురి ఒకటోవార్డు నుంచి విజయం సాధించారు. భూత్పూర్ మున్సిపాలిటీలో తొలిసారిగా భార్యాభర్తలు మున్సిపల్ ఎన్నికల్లో పోటి చేసి గెలుపొందిన అరుదైన రికార్డును బాలకోటి ఆయన సతీమణి మాధురి దంపతులు సాధించారు.

భూత్పూర్ మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన భార్యాభర్తలు మాధురిబాలకోటి దంపతులు

అత్త-కోడళ్ల విజయం

నారాయణపేట, ఫిబ్రవరి13 ప్రభాతవార్త : నారాయణపేట మున్సిపల్ ఎన్నికల్లో ఒకే కుటుంబానికి చెందిన అత్తా-కోడళ్లు రెండు వేర్వేరు వార్డుల్లో విజయం సాధించడం విశేషంగా నిలిచింది. 17వ వార్డు నుండి భారతీయ జనతాపార్టీ అభ్యర్థి కే.కల్పన రఘురామయ్యగౌడ్ గెలుపొందారు. అదే విధంగా 20వ వార్డు నుంచి కోడలు కే. శ్వేత వెంకటేష్ గౌడ్ ఇండియన్ నేషనల్‌కాంగ్రెస్ పార్టీ తరఫున విజయం సాధించారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మహిళలు భిన్న రాజకీ య పార్టీల నుంచి పోటీ చేసి ప్రజల మద్దతుతో గెలవడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. కుటుంబ పరంగా అనుబంధం ఉన్నప్పటికీ ప్రజాసేవ విషయంలో తమ తమ సిద్ధాంతాలతో ముందుకు వెళ్లిన ఈ అత్తా-కోడళ్ల విజయం ప్రత్యేకంగా నిలిచింది. ఈ సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. వార్డులఅభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని ఇద్దరూ తెలిపారు.

వయసు చిన్నది.. బాధ్యత పెద్దది

మక్తల్ టౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: మక్తల్ మున్సిపల్ ఎన్నికల బరిలో పోటీ చేసి ఇద్దరు అమ్మాయిలు చిన్న వయసులో అతిపెద్ద విజయాన్ని సాధించారు. శైవిరెడ్డి మరియు అల్కురి పావని 22 సంవత్సరాలకే ప్రత్యర్థులపై మొదటిసారి పోటి చేసిఘన విజయం పొందడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. మక్తల్ అభివృద్ధిలో ప్రజలకు సేవ చేస్తామని మా మమ్మల్ని గెలిపించిన ఓటర్ మహాశయులకు ధన్య వాదాలు తెలియజేశారు.

శైవిరెడ్డి 9వ వార్డు అభ్యర్థి — అల్కూరి పావని 16వ వార్డు అభ్యర్థి

ఒక్క ఓటుతో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి వెంకటమ్మ

- కాంగ్రెస్‌కు కలిసొచ్చిన రెండు ఇండిపెండెంట్‌లు

గద్వాల ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: గద్వాల మున్సిపల్ ఎన్నికల్లో 8 వ వార్డు నుండీ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి టి. వెంకటమ్మ ఒక్క ఓటుతో గెలిచారు. బిఆర్‌యస్, కాంగ్రెస్ మధ్య హోరాహోరీ గా జరిగిన పోరులో చివరకు కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు. మొదట ప్రకటన బిఆర్ యస్ పార్టీ అభ్యర్థి 2 ఓట్ల తో గెలుపొందింది అని తెలుపగా, 4 సార్లు రీ కౌంటింగ్ చేయగా చివరకు ఒక్క ఓటు తో కాంగ్రెస్ అభ్యర్థి వెంకటమ్మ గెలుపొందిందనీఅధికారులు వెల్లడించారు. దీంతో 15 వార్డులలో గెలుపొందిన కాంగ్రెస్‌కు ఒక సీటు రావడంతో 16కు చేరుకుంది. ఇండిపెండెంట్ అభ్యర్థి కరాటే సత్యం, ముత్యాలలక్ష్మీ కాంగ్రెస్ గూటిలో చేరారు. దీంతో 18కి చేరుకుంది. 37 వార్డులకు చైర్మెన్ పీఠం దక్కించుకోవటానికి కావలిసింది 19 కాగా ప్రస్తుతం కాంగ్రెస్ 18 వార్డులలో బలం చేకూర్చుకుంది. బిఆర్ యస్ 12, బీజేపీ 7, ఏం ఐ ఎం ఒకటి, ఇండిపెండెంట్ 2గెలుపొందగా వారు కాంగ్రెస్ గూటికి చేరారు. కాంగ్రెస్ అత్యధిక మెజారిటీతో 4వ వార్డు, 11వ వార్డులలో గెలుపొందింది.

వడ్డేపల్లిలో ఆల్ ఇండియా ఫార్ వర్డ్ బ్లాక్ పార్టీ విజయం

గద్వాల ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీలో ఆల్ ఇండియా ఫార్ వర్డ్ బ్లాక్ పార్టీ విజయం సాధించి. ఈ మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డు లు ఉండగా 8 వార్డులలో ఏఐఎఫ్‌బి గెలుపొందింది. ఒకటి కాంగ్రెస్, ఒకటి బిఆర్ ఎస్ కు దక్కింది. పంతం తో గెలిపించిన శ్రీనన్న...మున్సిపల్ ఎన్నికల ముందు బిఆర్‌యస్‌తో వున్న వడ్డేపల్లి శ్రీనివాస్ మున్సిపల్ ఎన్నికలలో టికెట్ల కేటాయింపులో బిఆర్‌యస్ ఎమ్మెల్యే విజయుడు, చల్లా వెంకట్రామిరెడ్డి మధ్య సమన్వయం కుదరక పోవడంతో శ్రీనన్న స్వతంత్ర్య అభ్యర్థులను బరిలోకి దింపే క్రమంలో ఆల్ ఇండియా ఫార్ వర్డ్ బ్లాక్ పార్టీని ఎంచుకుని సింహం గుర్తునుండి 10మంది అభ్యర్థులను బరిలో దింపారు. పదిలో 8 వార్డులలో గెలుపొందారు. స్వంత కుమారుడు ఓటమి పాలయ్యారు. గెలిచిన అభ్యర్థులు..1)కురువ పావని (సింహం) 2) శారద (సింహం)3) చిన్ని బాబు(కాంగ్రెస్)4) ధర్మ(సింహం)5) చరణ్(సింహం)6) నారాయణమ్మ(సింహం) 7) విజయ భాస్కర్ (సింహం) 8) నంబి ప్రసాద్(సింహం)9) సూరి(బి ఆర్ఎస్)10) ఎరుకలి తిమ్మప్ప (సింహం) మొత్తం 10 వార్డులలో సింహం 8 గెలుపు 1 వార్డు కాంగ్రెస్ గెలుపు. 1 వార్డు బిఆర్ఎస్ గెలుపు.

కానిస్టేబుల్..టు కార్పొరేటర్

- పాత పాలమూరులో రమేష్ బాబు ఘన విజయం
- 399 ఓట్ల మెజార్టీ

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి13 ప్రభాత వార్త: మహబూబ్‌నగర్ పట్టణంలోని మహబూబ్‌నగర్ కార్పొరేషన్ 10వ డివిజన్ పాత పాల మూరులో యువ నాయకుడు రమేష్ బాబు విజయం సాధించారు. తన ప్రత్యర్థి నందిపేట శ్రీనివాస్‌పై 399 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ప్రజల విశ్వాసం, పట్టుదల, సేవాభావం కలిస్తే విజయం ఎలా సాధ్యమవుతుందో -మిగతా4లో..

రమేష్‌బాబు (ఫైల్)

ప్రజా తీర్పు కాంగ్రెస్ వైపు

- ప్రజా ప్రభుత్వ పాలనకు నిదర్శనం
- రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు

మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

కొల్లాపూర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని, ఈ ఫలితాలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. శుక్రవారం కొల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏఎన్నికలైనా విజయం కాంగ్రెస్‌దేనని మరోసారి రుజువైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చూసి ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా అత్యధిక స్థానాలను కాంగ్రెస్ గెలుచుకోవడం ప్రజలు ప్రభుత్వ పాలన పట్ల ఎంత సంతృప్తిగా ఉన్నారో చెబుతోందన్నారు. కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించిందని మంత్రి పేర్కొన్నారు. కొల్లాపూర్ లో మొత్తం 19స్థానాలకు గాను 16స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుందని చెప్పారు. ఇదిపార్టీ శ్రేణులసమిష్టి కృషితోనే సాధ్యమైందని కొనియాడారు. ప్రతిపక్షాలు చేస్తున్న నిరాధారమైన విమర్శలను ప్రజలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని, వారి తీర్పుతో ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం చెప్పారని జూపల్లి వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఫలితాల ఊపు రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ కొనసాగుతుందని, అక్కడ కూడా ప్రజలు ఇదే తరహా తీర్పును ఇవ్వబోతున్నారని ఆయన జోస్యం చెప్పారు.

మక్తల్ మార్పు కోరుకున్నది

- ప్రజా తీర్పు గొప్పది
- ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటా
- బాధ్యతాయుతంగా పనిచేస్తాం : మంత్రి వాకిటి శ్రీహరి

మాట్లాడుతున్న మంత్రి వాకిటి శ్రీహరి

మక్తల్ టౌన్, ఫిబ్రవరి13 ప్రభాతవార్త: మక్తల్ మున్సిపాలిటి లోసమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి ప్రజలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉంచి ఓట్లు వేసి గెలిపించినందుకు ముఖ్యంగా మక్తల్ పట్టణ ప్రజలకు మంత్రి వాకిటి శ్రీహరి ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యమంత్రికి మక్తల్‌మున్సిపాలిటీ క్లీన్ స్విప్పేసి ఒక బహుమతిగా -మిగతా4లో..

పేట పీఠం ఎవరిది?



- ఏ పార్టీకి సంపూర్ణ మెజారిటీ లేక సమలోచనలు
- కింగ్ మేకర్ కానున్న ఇద్దరు అభ్యర్థులు

నారాయణపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: నారాయణపేట మున్సిపాలిటీ పీఠంపై తీవ్ర ఉత్కంఠ కొనసాగుతుంది. శుక్రవారం వెలువడిన ఫలితాలలో ఏ పార్టీకి సంపూర్ణ మెజారిటీ రాలేదు. 24 వార్డులకు ఎన్నికలు జరగగా బిజెపి 11 వార్డులు, కాంగ్రెస్ 07, బిఆర్ఎస్02, ఎంఐఎం02, ఏఐఎఫ్ బి 01, స్వతంత్ర అభ్యర్థులు..01 వార్డులో విజయం సాధించారు. నారాయణపేట పట్టణం బిజెపికి అధిక స్థానాలు వచ్చినప్పటికీ అధిరోధించే శక్తి ఇవ్వలేదు. బిజెపి పీఠాన్ని దక్కించుకోవాలంటే ఖచ్చితంగా వేరే పార్టీకి చెందిన ఇద్దరు అభ్యర్థుల సహకారం తప్పనిసరి. కాంగ్రెస్ అధిష్టించాలన్న వేరే అభ్యర్థులపైఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. పీఠాన్ని ఏ పార్టీ దక్కించుకుంటుందో అనే చర్చ జోరుగా సాగుతుంది. ఏ పార్టీలకు సంపూర్ణ మెజారిటీ లేకపోవడంతో బిఆర్ఎస్, ఎంఐఎం, ఏఐఎఫ్ బి, స్వతంత్ర అభ్యర్థి నుంచి ప్రధాన పార్టీలు చర్చలు మొదలుపెట్టాయి. ఎవరికి ఎవరు సహకరించి కింగ్ మేకర్ అవుతారో చూడాల్సిన పరిస్థితి. ప్రధాన పార్టీల అభ్యర్థి చైర్మన్ అవుతారా?లేక సహకరించిన వారికి ఇస్తారో చూడాలి. వార్డుల వారీగా గెలుపొందిన అభ్యర్థులు1వ వార్డు: భారతీయ

విజయం సాధించిన బిజెపి అభ్యర్థులు

జనతా పార్టీ అభ్యర్థి సత్య రఘుపాల్ రెడ్డి - 60 ఓట్ల మెజారిటీ 2వ వార్డు: బీజేపీ అభ్యర్థి సౌజన్య -73 ఓట్లు3వ వార్డు: భారత రాష్ట్ర సమితి అభ్యర్థి కాకర్ల నారాయణమ్మ - 90 ఓట్లు4వ వార్డు: బీజేపీ అభ్యర్థి శ్వేతా యాదవ్ - 148 ఓట్లు5వ వార్డు: బీజేపీ అభ్యర్థి రాఘవేంద్ర - 371 ఓట్లు6వ వార్డు: బీజేపీ అభ్యర్థి మంజుల - 152 ఓట్లు7వ వార్డు: బీఆర్ఎస్ అభ్యర్థి భరత్ - 66 ఓట్లు8వ వార్డు: ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థి సత్యమ్మ -106 ఓట్లు9వ వార్డు: కాంగ్రెస్ అభ్యర్థి మహేశ్ - 211 ఓట్లు10వ వార్డు: స్వతంత్ర అభ్యర్థి జయశ్రీ - 64 ఓట్లు11వ వార్డు: ఏఐఎఫ్‌బి అభ్యర్థి డా. భాగ్యవతి - 244 ఓట్లు12వ వార్డు: బీజేపీ అభ్యర్థి రాము - 68 ఓట్లు13వ వార్డు: బీజేపీ అభ్యర్థి లక్ష్మప్ప - 68 ఓట్లు14వ వార్డు: కాంగ్రెస్ అభ్యర్థి అరుణ - 109 ఓట్లు15వ వార్డు: కాంగ్రెస్ అభ్యర్థి బండి రాజేశ్వరి - 87 ఓట్లు16వ వార్డు: బీజేపీ అభ్యర్థి అంబిక - 30 ఓట్లు17వ వార్డు: బీజేపీ అభ్యర్థి కల్పన - 132 ఓట్లు 18వ వార్డు: కాంగ్రెస్ అభ్యర్థి రవితేజ -190 ఓట్లు19వ వార్డు: బీజేపీ అభ్యర్థి నాగమ్మ -154 ఓట్లు20వ వార్డు: కాంగ్రెస్ అభ్యర్థి శ్వేత - 562 ఓట్ల భారీ మెజారిటీ21వ వార్డు: బీజేపీ అభ్యర్థి ప్రభాకర్ - 129 ఓట్లు22వ వార్డు: కాంగ్రెస్ అభ్యర్థి రాజేశ్ ఘట్ -83 ఓట్లు23వ వార్డు: ఆల్ ఇండియా మజ్లిస్‌ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అభ్యర్థి మహమ్మద్ తఖీ చాంద్ - 166 ఓట్లు24వ వార్డు: ఎంఐఎం అభ్యర్థి మహమ్మద్ తఖీ ఫీర్ - 50 ఓట్లు

హంగామా మధ్యలో హంగ్?

- కాంగ్రెస్‌కు దక్కని సరి సంఖ్య ఎదురీదిన బిఆర్ఎస్, బీజేపీ

గద్వాల ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: గద్వాల మున్సిపల్ బరిలో దిగిన కౌన్సిలర్ అభ్యర్థులు చేసిన హంగామా లో చివరకు హంగు ఏర్పడింది...?ఎమ్మెల్యే అన్నివిధాలుగా 37 వార్డులకు కాంగ్రెస్ టిక్కెట్ రావాలని పంతం పట్టిన ఒక్క 30వ వార్డులో ఎమ్మెల్యే బలపరిచిన అభ్యర్థికి టికెట్ రాలేదు. నామినేషన్ల కాంగ్రెస్ పార్టీకి చెందిన రెండు వర్గాలు కాంగ్రెస్ టికెట్ల కోసం పోటీ పడ్డాయి. చివరకు ఎమ్మెల్యే వర్గానికి ఎక్కువ టిక్కెట్లు దక్కాయి అన్న విషయం అందరికీ తెలిసిందే..సరితవర్గం నుండి వెళ్ళి బిఆర్‌యస్ నుండి పోటీచేసిన పులిపాటి వెంకటేష్, జగదీష్, డిటీడీసి నరసింహలు గెలుపొందారు. బిఆర్ యస్‌కు మూడు సీట్లు సరిత తిరుపతయ్య వర్గానికి చెందినవే అని చెప్ప వచ్చు. 37 వార్డులలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులుపోటీ చేయగా 16వార్డులలో గెలుపొందింది. 8వార్డులో బిఆర్ యస్, కాంగ్రెస్ మధ్య హోరా హోరీ లో ఒక్కఓటుతో కాంగ్రెస్ విజయం సాధించింది. బీజేపీ పార్టీ నుండీ 37 వార్డులకు గాను 32 వార్డులలో అభ్యర్థులు పోటీచేయగా 7 వార్డులలో గెలిచింది. బిఆర్‌యస్ నుండి 37వార్డులలో పోటీ చేయగా 12వార్డులలో గెలుపొందింది. ఏంఐ ఎం నుండి ఒక్కవార్డు గెలుపొందగా, ఇండిపెండెంట్ అభ్యర్థులు ఇద్దరు గెలుపొందారు. బరిలో గెలిచిన అభ్యర్థులు..1వ వార్డు బిఆర్ఎస్ (చిన్న రాముడు)2 వ వార్డు కాంగ్రెస్ (లక్ష్మీనరసమ్మ) 3వ వార్డు కాంగ్రెస్ (ఎం నాగుల్ యాదవ్)4 వ వార్డు కాంగ్రెస్(లలితమ్మ)5వ వార్డు బిఆర్ఎస్ (చిన్నా సాంతన్న)6 వ వార్డు బిజెపి (శాలన్న)7 వ వార్డు బిఆర్ఎస్ (జగదీష్)8 వ వార్డు బిఆర్ఎస్ టి. వెంకటమ్మ. 9 వ వార్డు కాంగ్రెస్ (రామలింగేశ్వర కాంబ్లే)10 వ వార్డు కాంగ్రెస్ (అలియా బేగం)11వ వార్డు కాంగ్రెస్ (సాయుక్త అంజుమ్) 12వ వార్డు బిఆర్ ఎస్ (లత)13వ వార్డు బిజెపి (శ్రీనివాసులు)14 వ వార్డు కాంగ్రెస్ (శంకర్)15 వ వార్డు ఎంఐఎం (రేష్మ)16వ వార్డు కాంగ్రెస్ (వేదావతి)17 వ వార్డు బిజెపి (మానస)18వ వార్డు కాంగ్రెస్ (సులోచనమ్మ)19 వ వార్డు బిజెపి (రామాంజనేయులు) 20వ వార్డు బిఆర్ఎస్ (నరసింహులు)21 వ వార్డు బిఆర్ఎస్ (పి వెంకటేష్)22వ వార్డు కాంగ్రెస్ (లతా)23వ వార్డు బిఆర్ఎస్ (అనిత కుమారి) 24వ వార్డు బిఆర్ఎస్ (గోపాల్)25 వ వార్డు బిఆర్ఎస్ (మోహన్)26 వ వార్డు బిజెపి (టి కృష్ణవేణి)27 వ వార్డు కాంగ్రెస్ (గోవిందు) 28 వ వార్డు కాంగ్రెస్ (చంద్రశేఖర్)29 వ వార్డు ఇండిపెండెంట్. (సత్యం) 30 వ వార్డు బిజెపి (పి చంద్రశేఖర్)31 వ వార్డు కాంగ్రెస్ (ప్రియాంక)32 వ వార్డు ఇండిపెండెంట్. (లక్ష్మి)33 వ వార్డు కాంగ్రెస్ (జయలక్ష్మి)34 వ వార్డు బిజెపి (రామలక్ష్మి)35 వ వార్డు కాంగ్రెస్ (బాబర్)36 వ వార్డు బిఆర్ఎస్ (కమ్మరి సునీత)37 వ వార్డు బిఆర్ఎస్ (గంగాళం మంజుల రాణి)కాంగ్రెస్ పార్టీ: 16, బిఆర్ఎస్ పార్టీ : 12, బీజేపీ.: 07, ఎంఐఎం.

భూత్పూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ ప్రభంజనం

- పదింటా ఏడు స్థానాలు కైవసం చేసుకున్న కాంగ్రెస్
- రెండు స్థానాలకే పరిమితమైన బీజేపీ
- భూత్పూర్‌లో బీఆర్ఎస్‌కు ఒకే ఒక్కడు గడ్డం ప్రేమ్‌కుమార్
- 16న చైర్మన్‌గా బాలకోటి పదవీ బాధ్యతల స్వీకరణ
- వైస్ చైర్మన్‌గా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నవీన్ మాతృమూర్తి లిక్కి సూర్యకళ?

భూత్పూర్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త: అందరూ ఊహించినట్లుగానే అధికార పార్టీ కాంగ్రెస్ భూత్పూర్ మున్సిపాలిటీలో పాగా వేసింది.మున్సిపాలిటీలోని పది వార్డులకు గాను కాంగ్రెస్ ఏడు స్థానాలలో విజయం సాధించి మున్సిపాలిటీలో అధికార పగ్గాలు చేపట్టనుంది.ముందుగానే ప్రకటించిన ఎనిమిదో అభ్యర్థి ముడావత్ బాలకోటి(బాలు) చైర్మన్ పగ్గాలు చేపట్టనున్నారు.తాను గెలిచిన 8వ వార్డుతో పాటు తన సతీమణిని ఒకటోవార్డు నుంచి పోటిచేయించి గెలిపించుకుని ఒకటవ వార్డుతో సహా రెండు(1,8)వార్డులలో అఖండ విజయం సాధించి కాంగ్రెస్‌కు భూత్పూర్ మున్సిపాలిటీలో బాలకోటి కొండంత బలాన్ని చేకూర్చారు.భూత్పూర్ పట్టణ మున్సిపాలిటీ అభ్యర్థుల్ని గెలిపించుకునేందుకు ప్రచార భారంతో పాటు గెలుపుభారాన్ని మోస్తూ కాంగ్రెస్‌ను విజయ పథాన నిలిపిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్‌తో పాటు అమిస్తాపూర్‌లోని ఐదో వార్డుతో పాటు పలువార్డులలో విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారాన్ని తన భుజాన వేసుకుని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల్ని గెలిపించడంతో ప్రధాన పాత్ర పోషించిన కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కూడా ప్రశంసనీయులని పలువురు పేర్కొంటన్నారు.విజయమే లక్ష్యంగా,చైర్మన్ అభ్యర్థిగా ముడావత్ బాలకోటి మున్సిపాలిటీ పది వార్డులనేకం చేసి విజయ పథాన నిలిపిన బాలకోటి కూడా విజయంలో కొంత క్రెడిట్ సంపాధించారనే చెప్పాలి.ఐదారు స్థానాలు గెలిచి చైర్మన్ ఫీఠాన్ని దక్కించుకునేందుకు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ చేసిన ప్రయత్నాలన్నీ విఫల మయ్యాయని పలువురు భాషిస్తున్నారు.ఏగుడురు కాంగ్రెస్ అభ్యర్థులు,ఇరువురు బీజేపీ అభ్యర్థుల నడుమ భూత్పూర్ మున్సిపాలిటీలో కారు గుర్తుతో బీఆర్ఎస్ తరఫున ఒకే ఒక్కడుగా నాల్గొవార్డు నుంచి గెలుపొందిన గడ్డం ప్రేమ్‌కుమార్ మున్సిపాలిటీలో ఒకే ఒక్కడుగా నిలిచారనే చెప్పాలి.భూత్పూర్ మున్సిపాలిటీకీ నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ల వివరాలను పరిశీలిస్తే ఒకటోవార్డు నుంచి చైర్మన్ అభ్యర్థి ఎంబాలకోటి సతీమణి ముడావత్ మాధురి 47ఓట్ల మెజార్టీతో తన సమీప కాంగ్రెస్ రెబల్ స్వతంత్ర అభ్యర్థి సభావత్ సౌజన్యపై విజయం సాధించారు.కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందిన మాధురికి 514ఓట్లురాగా,స్వతంత్ర అభ్యర్థి సభావత్ సౌజన్యకు 467ఓట్లు వచ్చాయి.సౌజన్య అధికార పార్టీ కాంగ్రెస్ అభ్యర్థి ముడావత్ మాధురికి గట్టి పోటీనిచ్చారు.రెండోవార్డు నుంచి గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి నిమ్మల అన్నపూర్ణ తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి అనుపసుజాతపై 32 ఓట్ల తేడాతో గెలుపొందారు.అన్నపూర్ణకు 442ఓట్లురాగా, సుజాతకు 410ఓట్లు వచ్చాయి.అధికారపార్టీకి ఇక్కడ బీఆర్ఎస్ గట్టి పోటీనిచ్చింది.మూడో వార్డు నుంచి గెలుపొందిన పాల్యావత్ లాల్య తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి కాట్రావత్ రాముపై 19ఓట్ల స్వల్పపాటి ఓట్ల తేడాతో విజయం సాధించారు.గెలుపొందిన లాల్యకు 310ఓట్లు రాగా, ఓడిన బీఆర్ఎస్ అభ్యర్థి రాముకు 291ఓట్లు వచ్చాయి.ఈ వార్డు నుంచి ఎన్నికల బరిలో పోటి చేసిన బీజేపీ అభ్యర్థి సోమ్లనాయక్‌కు 225ఓట్లు వచ్చాయి.సోమ్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులిరువురికి గట్టిపోటీనిచ్చారనే చెప్పాలి.నాల్గొవార్డు నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి గడ్డం ప్రేమ్‌కుమార్ తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం సాయిప్రసాద్‌పై 144ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీతరఫున ఒకేఒక్కడుగా గెలిచిన ప్రేమ్‌కుమార్‌కు 600ఓట్లు రాగా, ఓడిన కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం సాయిప్రసాద్‌కు 456ఓట్లు వచ్చాయి.ఐదో వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందిన పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కెండ్యాల పద్మ తన సమీప ప్రత్యర్థి 107ఓట్ల మెజార్టీతో తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి మూష బాలస్వామిపై విజయం సాధించారు.పద్మకు 489 ఓట్లురాగా,బాలస్వామికి 382ఓట్లు వచ్చాయి.ఈ వార్డు నుంచి పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి ఊరడి మహానందికి 435ఓట్లు వచ్చాయి.మహానంది అధికార, ప్రతిపక్ష బీఆర్ఎస్ అభ్యర్థులిరువురికి గట్టి పోటీనిచ్చారు.ఆరో వార్డు నుంచి గెలుపొందిన బీజేపీ అభ్యర్థి కెండ్యాల శ్రీనివాసులు(ఐదిండ్ల శ్రీను) తన సమీఫ ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి కెండ్యాల మశ్చందర్‌పై 266ఓట్లు మెజార్టీతో గెలుపొందారు.శ్రీనివాసులుకు 537ఓట్లురాగా,మశ్చందర్‌కు 271ఓట్లు వచ్చాయి. ఏడోవార్డు నుంచి బీజేపీ అభ్యర్థి సూరన్నగారి లత గెలుపొందారు.లత తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి ఎశ్రీదేవిపై 61ఓట్ల తేడాతో గెలుపొందారు.ా గిలిచిన బీజేపీ అభ్యర్థి లతకు 414ఓట్లురాగా,ఓడిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీదేవికి 353ఓట్లు వచ్చాయి. బీఆంఎస్ అభ్యర్థి తీలేటి స్వాతికి 218ఓట్లు వచ్చాయి. ఎనిమిదో వార్డు అధికార పార్టీ అభ్యర్థి,చైర్మన్ ప్రకటిత అభ్యర్థి ముడావత్ బాలకోటి (బాలు) విజయం సాధించారు. బాలకోటి తన సమీప ప్రత్యర్థి బీజేపీ అభ్యర్థి ఎండి ఫరూక్‌పై 166ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.చైర్మన్ అభ్యర్థి బాలకోటికి 427ఓట్లురాగా,బీజేపీ అభ్యర్థి ఫారూక్‌కు 281ఓట్లు వచ్చాయి.ఇక్కడి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థికి 188ఓట్లు వచ్చాయి.తొమ్మిదోవార్డు నుంచి కాంగ్రెసన అభ్యర్థి ఎ చంద్రకళ విజయం సాధించారు.చంద్రకళ తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థిని సంధ్యా లావుడ్యపై 165ఓట్ల తేడాతో గెలుపొందారు.చంద్రకళకు 560ఓట్లురాగా,సంధ్య లావడ్యకు 395ఓట్లు వచ్చాయి.పదోవార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థి లిక్కి సూర్యకళ విజయం సాధించారు.సూర్యకళ తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి కడప పద్మజపై 165ఓట్లతో విజయం సాధించారు.పదోవార్డు కౌన్సిలర్ విజేత లిక్కిసూర్యకళకు 560ఓట్లురాగా,ఓడిన బీఆర్ఎస్ అభ్యర్థి కడప పద్మజకు 395ఓట్లు వచ్చాయి.మొత్తం మీద భూత్పూర్ మున్సిపాలిటీలోని పదివార్డులలో ఏడింటిని కాంగ్రెస్ కైవసం కేసుకోగా,రెండింటిలో బీజేపీ,ఒకస్థానం(4వార్డు)లో బీఆర్ఎస్ గెల్చుకున్నాయి.ఈ నెల16న మున్సిపల్ చైర్మన్‌గా బాలకోటి,వైస్ చైర్మన్‌గా లిక్కి సూర్యకళ ఎన్నిక కానున్నారు.

గెలుపొందిన అభ్యర్థులు

ముడావత్ మాధురి
ఒకటోవార్డు, కాంగ్రెస్

నిమ్మల అన్నపూర్ణ
రెండోవార్డు, కాంగ్రెస్

పాల్యావత్ లాల్య(లాలు)
మూడో వార్డు, కాంగ్రెస్

గడ్డం ప్రేమ్‌కుమార్
నాల్గొవార్డు, బీఆర్ఎస్

కెండ్యాల పద్మ
ఐదోవార్డు, కాంగ్రెస్

కెండ్యాల శ్రీనివాసులు,
ఆరోవార్డు, బీజేపీ

లత సూరన్నగారి
ఏడోవార్డు, బీజేపీ

ముడావత్ బాలకోటి
ఎనిమిదోవార్డు, కాంగ్రెస్

ఎ చంద్రకళ
తొమ్మిదోవార్డు, కాంగ్రెస్

లిక్కి సూర్యకళ
పదోవార్డు, కాంగ్రెస్


సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛాన్ని అందిస్తున్న దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్

కల్వకుర్తి మున్సిపల్‌లో కాంగ్రెస్ జోరు

- 13 స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్
- తగ్గిన కారు జోరు...
- 5 స్థానాల్లో అనూహ్యంగా బీజేపీ గెలుపు

కల్వకుర్తి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: ఈ నెల 11న జరిగిన మున్సిపల్ ఎన్నికల లెక్కింపు శుక్రవారం అధికారుల ఆయా పార్టీల నాయకుల అభ్యర్థుల సమక్షంలో నిర్వహించారు. ఓట్ల లెక్కింపులో ఎలాంటి అవకతవకలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేపట్టి ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. కల్వకుర్తి ప్రజలు తమ ఓటును కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థికి మద్దతుదారులను 22 వార్డులలో 13 వార్డులలో కాంగ్రెస్ కౌన్సిలర్లను గెలిపించి కల్వకుర్తి మున్సిపల్‌ను కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు.1వ వార్డులో బిజెపి అభ్యర్థి శ్రీరాములు 35 ఓట్ల మెజార్టీతో, 2వ వార్డులో బిజెపి అభ్యర్థి రేణక 182 ఓట్ల మెజార్టీతో, 3వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి రాము కేతావత్ 29 ఓట్ల మెజార్టీతో, 4వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి హుమ్లి హనుమ నాయక్ 116 ఓట్ల మెజార్టీతో, 5వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కరుణాకర్ రెడ్డి 201 ఓట్ల మెజార్టీతో, 6వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పుట్ట రేణుక 118 ఓట్ల మెజార్టీతో, 7వ వార్డులో కాంగ్రెస్ చైర్మన్ అభ్యర్థి బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ 425 ఓట్ల మెజార్టీతో,8వ వార్డు స్వతంత్ర అభ్యర్థి కోడెల లలిత గణేష్ 16 ఓట్ల మెజార్టీతో, 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి చిత్తారి ఎల్లమ్మ 122 ఓట్ల మెజార్టీతో, 10వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఎజాస్ 1 ఓటుతో, 11వ వార్డు బిజెపి అభ్యర్థి ఎనుగొండ రామకృష్ణ 7 ఓట్ల మెజార్టీతో, 12వ వార్డు బిజెపి అభ్యర్థి గుర్రాల జ్యోతి రాంభూపాల్ రెడ్డి 65 ఓట్ల మెజార్టీతో, 13వ వార్డులో బిజెపి అభ్యర్థి నరసింహ 63 ఓట్ల మెజార్టీతో, 14వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి బావండ్ల మంజుల 124 ఓట్ల మెజార్టీతో, 15వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కుడుముల అస్మిత చంద్రకాంత్ రెడ్డి 360 ఓట్ల మెజార్టీతో, 16వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి లలిత కిరణ్ కుమార్ రెడ్డి 52ఓట్ల మెజార్టీతో,17వవార్డు కాంగ్రెస్ అభ్యర్థి షాన్‌వాజ్ ఖాన్ 119 ఓట్ల మెజార్టీతో, 18వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి నాజియ మక్బుల్ 82 ఓట్ల మెజార్టీతో, 19వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి షాహెద్ 32 ఓట్ల మెజార్టీతో, 20వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి చిమ్ముల లలిత శ్రీకాంత్ రెడ్డి 510 ఓట్ల మెజార్టీతో, 21వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మబ్బు రామరాజు 159 ఓట్ల మెజార్టీతో, 22వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి రాజేష్ 101 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ 13 స్థానాలు,బిఆర్ఎస్ 3స్థానాలు,బిజెపి 5 స్థానాలు స్వతంత్రులు 1స్థానాలలో విజయం సాధించారు. విజయం సాధించిన అభ్యర్థులకు మున్సిపల్ అధికారులు విజయ పత్రాన్ని అందించారు.

ఫలించిన ఎమ్మెల్యే కసిరెడ్డి కృషి

- కల్వకుర్తి మున్సిపల్ కాంగ్రెస్ కైవసం
- చైర్మన్‌గా బృంగి రత్నమాల ఆనంద్ కుమార్

బృంగి రత్నమాల ఆనంద్‌కుమార్‌కు భీం అందించిన ఎమ్మెల్యే(ఫైల్)

చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్న బృంగి రత్నమాల

కల్వకుర్తి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయి, విజయం ఎవరిని వరిస్తుందనే సందేహాలకు తెరపడింది. కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బృంగి రత్నమాలఆనంద్‌కుమార్ అత్యధిక మెజారిటీతో గెలుపొందడంతో పాటు 13 మంది తన కౌన్సిలర్లను గెలిపించుకొని కల్వకుర్తి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. గెలుపొందిన కౌన్సిలర్లతోపాటు బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ మున్సిపల్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గతంలో తన వర్గీలను మున్సిపల్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టేందుకు కృషి చేశారు. అదే తరుణంలో ఈ నెల 11న జరిగిన మున్సిపల్ ఎన్నికలలోకాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి మరోసారి కల్వకుర్తి మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండాను ఎగరవేసి తన విజయానికి అడ్డు లేదంటూ విజయకేతనాన్ని ఎగురవేసి విజయం అందించిన కల్వకుర్తి మున్సిపల్ ఓటర్ల తీర్పు మరువలేనిదని మరోసారి రుజువు చేశారు. కల్వకుర్తి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కైవసం కావడంతో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆది నాయకుల నుండి నిధులను తీసుకొచ్చి కల్వకుర్తి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఎన్నో అవకాశాలు ఉంటాయని సమచిత ఆలోచనతోనే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని చెప్పుకోవచ్చు.కల్వకుర్తి పట్టణంలోని ప్రజలకుఎలాంటి కష్టం వాటిని నేనున్నానని ధైర్యాన్ని కల్పించి వారి కష్టసుఖాలలో పాలుపంచుకున్న బృంగి రత్నమాల ఆనంద్ కుమార్‌ను మెజార్టీగా గెలిపించి చైర్మన్ కుర్చీలో కూర్చోబెడితే బడుగు బలహీన వర్గాలకు సైతం న్యాయం జరుగుతుందని భావించిన కల్వకుర్తి ఓటర్లు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బృంగి రత్నమాల ఆనంద్ కుమార్‌ను గెలిపించి కల్వకుర్తి పట్టణ అభివృద్ధికి బాటలు వేస్తున్నారని చెప్పుకోవచ్చు.

బిజెపి కంచుకోటను బద్దలు కొట్టిన కాంగ్రెస్

- మక్తల్‌లో కాంగ్రెస్ జోరు
- మున్సిపాలిటీ కైవసం

మక్తల్ టౌన్, ఫిబ్రవరి 13ప్రభాతవార్త :నారాయణపేటజిల్లా మక్తల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసమైంది. 15 వార్డులకు ఎన్నికలు జరగగా 12వార్డులను కాంగ్రెస్ సొంతం చేసుకుంది. బిజెపి మూడు వార్డులలో గెలుపొందింది. టిఆర్ఎస్ ఖాతా తెరవలేదు. ఆరో వార్డు బిజెపి అభ్యర్థి మృతి చెందడంతో అవార్డు ఎన్నిక వాయిదా పడింది.మంత్రి వాకిటి శ్రీహరి తన స్వగ్రామంలో మరోసారి ప్రజలుఆశీర్వదించి కాంగ్రెస్‌ను గెలిపించారు.మంత్రి మక్తల్ పట్టణాన్ని అభివృద్ధి చేసి చూపించాలని ఆకాంక్షిస్తున్నారు.వార్డుల వారిగా విజయం పొందిన వారి జాబితా ఈ క్రింది విధంగా ఉంది. 01.రాజశేఖర్‌రెడ్డి బిజెపి 02,టప్పక్రిష్ణా...బిజెపి03.కర్రెమ్మహేష్.. కాంగ్రెస్04, పికె.నర్సింహ, బిజెపి 05,పెయింటర్ వెంకటేష్, కాంగ్రెస్ 07, కలాల్ విద్య, కాంగ్రెస్ 08, జట్ల అనిత, కాంగ్రెస్ 09, శైవి రెడ్డి, కాంగ్రెస్10, కర్రెమ్ చెన్నమ్మ, కాంగ్రెస్11, నహిదాబెగం, కాంగ్రెస్ 12, రహీం పటేల్, కాంగ్రెస్ 13, మక్తల్ సరిత, కాంగ్రెస్ 14, వాకిటి మానస కాంగ్రెస్ 15, కోళ్ల సంధ్య, కాంగ్రెస్16,అల్కూరి పావని.కాంగ్రెస్

దేవరకద్ర మున్సిపాలిటీలో రెపరెపలాడిన కాంగ్రెస్ జెండా

సంబరాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

దేవరకద్ర, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ నాయకత్వానికి అభివృద్ధికి పట్టం కట్టిన భూత్పూర్, కొత్తకోట, దేవరకద్ర మున్సిపాలిటీల ప్రజానికం. దేవరకద్ర మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 6, రెబల్ ఒకటి మొత్తం ఏడు సీట్లు గెలుచుకొని స్పష్టమైన ఆధిక్యం సాధించింది. పట్టణ ప్రజలు అభివృద్ధి పారదర్శక పాలనకు మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించారు. దీంతో దేవరకద్ర మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది. మున్సిపాలిటీలో విజయం సాధించిన సందర్భంగా దేవరకద్ర మున్సిపాలిటీలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భారీ ర్యాలీ నిర్వహించారు. పటాకులు పేల్చి మిఠాయిలు పంచుకుని డప్పుల మోగింపులతో సంబరాలు జరిపారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. మొత్తం వార్డులలో కాంగ్రెస్ పార్టీ ఆదిత్యం ప్రదర్శించగా ప్రత్యర్థి పార్టీలకు గట్టి షాక్ తగిలింది. ఓటర్లు స్థానికసమస్యల పరిష్కారం, మౌలిక వసతుల మెరుగుదల, సంక్షేమ పథకాల అమలుపై విశ్వాసం ఉంచి, కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ నిరంతర కృషి, పట్టుదలతో మూడు మున్సిపాలిటీలో విజయం సాధించి, కాంగ్రెస్ జెండా ఎగరవేసింది. అనంతరం దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఇది కాంగ్రెస్ పార్టీ విజయం మాత్రమే కాదు ప్రజల ఆశయాల గెలుపు పట్టణ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు మద్దతు ఇచ్చారు. ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, ప్రతివార్డు లో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హామీ ఇచ్చారు. తదనంతరం మున్సిపల్‌లో గెలుపొందిన అభ్యర్థులు మాట్లాడుతూ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.

దేవరకద్ర మున్సిపాలిటీ వార్డుల వారిగా విజేతలు వీరే...

1 వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి మాధవి, 2 వ వార్డ్ కాంగ్రెస్ భీమన్న 3వవార్డ్ కాంగ్రెస్ దమయంతి చైర్పర్సన్ అభ్యర్థి. 4 వ వార్డ్ బిజెపి అభ్యర్థి ఉమా, 5వ వార్డ్ కాంగ్రెస్ అంజలి 6 వ వార్డ్ కాంగ్రెస్ గోపి మాధవి 7వ వార్డ్ కాంగ్రెస్ బీరప్ప, 8వవార్డ్ కాంగ్రెస్ జోగి గోవిందు. 9 వ వార్డ్ బిఆర్ఎస్ పాండు 10 వ వార్డ్ కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి అరుణ 11 వ వార్డ్ బిఆర్ఎస్ రాధమ్మ 12 వ వార్డ్ బిఆర్ఎస్ యుగంధర్‌రెడ్డి.

అయిజలో బిఆర్ఎస్ జోరు

- 13 వార్డులు కైవసం చేసుకుని చైర్మన్ పీఠం దక్కించుకున్న బిఆర్ఎస్

అయిజ ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: ఈనెల 11న జరిగిన మున్సిపల్ ఎన్నికలలో అయిజ పురపాలికలో బిఆర్ ఎస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. శుక్రవారం జరిగిన ఎన్నికల లెక్కింపులో మొత్తం 20 వార్డులకు గాను 13 వార్డులు బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుని చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంది. అధికార కాంగ్రెస్ పార్టీ ఏడు వార్డులు మాత్రమే గెలిచి సరిపెట్టు కుంది బిఆర్ఎస్ తరఫున చైర్మన్ అభ్యర్థి సీఎం సురేష్ తన ప్రత్యర్థి మేకల అనిత పై 471 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు, అలాగే టిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన అభ్యర్థుల వివరాలు 1వ వార్డు కే తిరుమలేష్ , 2వ వార్డ్ రజాక్, 4గవ వార్డు ఎం జ్యోతి, 6వ వార్డు మహేశ్వరి, 7వ వార్డు బి సరోజ,8 వ వార్డు ఎం నరసింహులు,9వ వార్డు శివ, 11 వ వార్డు ఉప్పరి రామేశ్వరి,12 వ వార్డు శారద సువర్ణ, 14 వ వార్డు ఎం కృష్ణయ్య,17వవార్డుపద్మ,18వవార్డు కేనరసింహులు ఎన్నికయ్యారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నుండి19వ వార్డు షేక్షావలి ఆచారి,3వ వార్డు సంతోషమ్మ,5వ వార్డు యుగం ధర్,10వ వార్డు రాధమ్మ,15వ వార్డు సులోచనమ్మ,16వ వార్డు మద్దిలేటి,20వ వార్డు ఫర్జిన్‌లు గెలుపొందారు. అంతేకాకుండా గతంలో కూడా బిఆర్ఎస్‌పార్టీ రెండుసార్లు మున్సిపాలిటీ చైర్మన్ స్థానాన్ని దక్కించు కొని ముచ్చటగా మూడోసారి కూడా చైర్మన్ పీఠాన్ని దక్కించు కోవడంతొ పట్టణంలోబిఆర్ఎస్ పార్టీపై ప్రజలకు న్నాఅభిమానాన్ని చాటి చూపారని బిఆర్ఎస్ నాయకులు కొనియాడారు.

అభివాదం తెలుపుతున్న బిఆర్ఎస్ కౌన్సిలర్లు

నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

- 18 వార్డుల్లో హస్తం హవా..
- 6 స్థానాల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు
- వికసించని కమలం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలోని 24 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ 18 స్థానాల్లో, టీఆర్ఎస్ పార్టీ 6 స్థానాల్లో గెలుపొందారు. బిజెపిపార్టీ తరఫున 22 మంది అభ్యర్థులు బరిలో ఉండగా ఏ ఒక్క స్థానంలో కూడా కమలం వికసించలేకపోయింది.శుక్రవారం ఉయ్యాలవాడలోని బీఈడీ కళాశాలలో అధికారులు కౌంటింగ్ ప్రక్రియను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల గట్టి బందోబస్తు మధ్యకౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. మొదటి రౌండ్ పూర్తయ్య సరికి 8 వార్డులకు గాను ఐదు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవగా, మూడు స్థానాల్లో టిఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. బిజెపి అభ్యర్థులు ఏ ఒక్క స్థానంలో గెలుపొందలేదు. రెండో రౌండ్‌లో 8 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీలో ఉన్న 6 మంది కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందగా, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు 2 స్థానాలకు పరిమితమయ్యారు. రెండు రౌండ్‌లో బిజేపీ పార్టీ ఎక్కడ తన అధిక్యతను ప్రదర్శించలేదు. చివరి మూడో రౌండ్లో 8 మంది అభ్యర్థులకు గాను కాంగ్రెస్ పార్టీ నుంచి 7మంది అభ్యర్థులుగెలుపొందాగా,టిఆర్ఎస్ ఒక్క స్థానానికి పరిమితమైంది. నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో 24వార్డులకుగాను 18వార్డులుకాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కైవసం చేసుకోగా, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు 6స్థానాలలో గెలుపొందారు.నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో మొత్తం 24వార్డులకు గాను 1వార్డు బిఆర్ఎస్ 473 (అర్జునయ్య), 2వార్డు బిఆర్ఎస్ 82 (తిమ్మాజి పెట్ పాండు), 3 వార్డు బిఆర్ఎస్ 48(గుంపాల కవిత), 4 వార్డు కాంగ్రెస్ 419 (ది.వసంత), 5 వార్డు కాంగ్రెస్ 133 (కూచుకుల్ల నర్సింహా రెడ్డి), 6వార్డు కాంగ్రెస్ 80 (శ్రీనివాసులు), 7వార్డు కాంగ్రెస్ 134 (అనంత అలివేలమ్మ), 8వార్డు కాంగ్రెస్ 307 (బాదం రమేష్),9వార్డు కాంగ్రెస్ 315 (సుంకరి. అలివేల),10 వార్డు బిఆర్ఎస్ 50 (జయప్రకాష్ నారాయణ చారి), 11వార్డు కాంగ్రెస్ 148 (ఆసిఫా బేగం),12 వార్డు బిఆర్ఎస్ 03 (జయ లక్ష్మి నాగేష్), 13 వార్డు బిఆర్ ఎస్ 138 (కొత్త గంగాధర్), 14 వార్డు కాంగ్రెస్ 322 (నాజీమా),15వార్డు కాంగ్రెస్ 307(గౌసియా బేగం), 16 వార్డు కాంగ్రెస్ 12 (కూచుకుల్ల సింధు), 17.వార్డు కాంగ్రెస్84 (రాజేశ్వరి), 18 వార్డు కాంగ్రెస్ 195 (చంద్రకళ), 19 వార్డు కాంగ్రెస్ 157 (సునీత), 20వార్డు కాంగ్రెస్ 20(పద్మమ్మ), 21 వార్డు కాంగ్రెస్ 48 (శంఖర్), 22 వార్డు కాంగ్రెస్ 240 (మాధవి), 23 వార్డు కాంగ్రెస్ 290 (సునీంద్ర), 24 వార్డు కాంగ్రెస్ 310 నిజాంలు గెలుపొందారు.

ఎమ్మెల్యే జీ

యువత క్రీడల్లో రాణించాలి

- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- సంత్ సేవాలాల్ టోర్నమెంట్‌లో పాల్గొన్న ఇరువురు నేతలు

టోర్నమెంట్‌ను ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

రాజాపూర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాల పురస్కరించుకొని రాజాపూర్ మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ఎస్ పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన సేవాలాల్ మహారాజ్ వాలీబాల్ టోర్నమెంట్ కార్యక్రమంలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులతో పరిచయం ఏర్పరచుకుని, టోర్నమెంట్‌ను ప్రారంభించారు. యువత క్రీడల ద్వారా శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని, సేవాలాల్ మహారాజ్ బోధించిన సేవాభావం, ఐక్యత, సమానత్వ సూత్రాలను యువత ఆచరణలో పెట్టాలని వారు సూచించారు. సేవాలాల్ మహారాజ్ ఆశయాలను స్మరించుకుంటూ నిర్వహిస్తున్న ఇలాంటి క్రీడాకార్యక్రమాలు యువతలోస్ఫూర్తి నింపుతాయని పేర్కొన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అభినందనలు తెలియజేస్తూ, నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వివిధ పార్టీలనాయకులు, కార్యకర్తలు క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

విజయవంతంగా సాగిన వేలంపాట

ఉప్పునుంతల, ఫిబ్రవరి 13ప్రభాతవార్త: మండలంలోని మామిళ్ళపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం నిర్వహించిన వేలంపాట విజయవంతంగా కొనసాగింది. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో టెంకాయలు, కొబ్బరి చిప్పలు, లడ్డు, పులిహోర తదితర కార్యక్రమాలపై నిర్వహించిన వేలంపాట విజయవంతంగా కొనసాగిందని ఉత్సాహ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు ఇఓ నర్సింహులు తెలిపారు. కొబ్బరికాయలు దాసర్లపల్లిగ్రామానికి చెందిన లాలుగౌడ్ 45వేలకు దక్కించుకోగా, లడ్డు, పూలి హోర అచ్చంపేటకు చెందిన రేవల్లి రవీందర్ రూ.14 వేలకు దక్కించుకున్నారు. కొబ్బరి చిప్పలు అచ్చంపేట కు చెందిన రేవల్లి రాఘవులు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ నరసింహులు, జూనియర్ అసిస్టెంట్ నాగరాజు, ఉమ్మడి ఉత్సాహ కమిటీ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదలకు గూడు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి

ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: జడ్చర్ల మున్సిపాలిటీలోని 9వ వార్డు నక్కల బండా తండాలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. పేద ప్రజలకు సొంత ఇల్లు కల కలగా మిగలకుండా, రాష్ట్ర ప్రభుత్వం దానిని నిజం చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి గౌరవప్రదమైన నివాస వసతి కల్పించడం ప్రభుత్వప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చైతన్య చౌహాన్ తదితరులు ఉన్నారు.

బిపిహెచ్ఎస్‌లో ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే సంబరాలు

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

జడ్చర్ల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: ప్రభుత్వ బేసిక్ ప్రాక్టీసింగ్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సరోజిని నాయుడు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్ హాజరయ్యారు. విద్యార్థులకు ఇంపార్టెంట్ ఆఫ్ ఇంగ్లీష్, ట్రాఫిక్ సిగ్నల్, చెట్లను సంరక్షించడం, స్టోరీ టెల్లింగ్ మొబైల్ వినియోగం వల్ల కలిగే నష్టాలు, డ్రామా, పాటలు మధ్య భేదాల గురించి చర్చ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో టంగ్ ట్విస్ట్, టిఎల్ఎం మేళా, ఉపన్యాసాలు, డ్రాయింగ్ పోటీలు, క్విజ్ పోటీలు, హెవెల్ ఆన్ ఎర్త్‌పై డ్రామా, ప్రిపొజిషన్ ఆక్టివిటి విద్యార్థులచే చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు పరమేశ్వర్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్, సీనియర్ ఉపాధ్యాయులు కె. చంద్రకాంత్‌రెడ్డి, కలీం, వి.స్వప్న పాల్గొన్నారు.

రెండవ వార్డ్ కౌన్సిలర్‌కు సన్మానం

2 వ వార్డు కౌన్సిలర్ విజయలక్ష్మిని సన్మానిస్తున్న దృశ్యం

చిన్నంబావి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: కొల్లాపూర్ మున్సిపాలిటీలో 2వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందున బింగి విజయలక్ష్మి మహేష్‌ను, వార్డు ఇంచార్జి డైరెక్టర్ బాలు యాదవ్ నీ సర్పంచ్ బిచ్చన్న ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించడం జరిగింది. కొల్లాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో మంత్రివర్యులు జూపల్లికృష్ణారావు కాంగ్రెస్ పార్టీ నుండిబలపర్చిన చుక్కాయపల్లి 2 వార్డు కౌన్సిలర్ బింగి జయలక్ష్మి మహేష్ యాదవ్ గెలుపొందిన సందర్భంగా కొల్లాపూర్ శిబి కాలేజి కౌటింగ్ కేంద్రం వద్ద శాలువాకప్పి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొప్పునూర్ గ్రామ సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న, తగరం రవివర్మ రెండోవ వార్డు కౌన్సిలర్ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసి గెలిపించుటలో భాగస్వామ్యులైన కొప్పునూరు సింగిల్ విండో మాజీ డైరెక్టర్ బడికల బాలు యాదవ్, మహేష్‌యాదవ్ చుకాయపల్లి వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత

ఉప్పునుంతల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: పట్టణంలో శ్రీ భీమా లింగేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి భారీ విరాళం అందజేశారు. ఎంటిఎస్ గ్రూప్ అధినేత మదం శెట్టి తిలక్ 1 లక్ష 50 వేల 116, పిజెఆర్ వ్యాపార సంస్థ అధినేత పండు జగదీశ్వర్ రెడ్డి రూ. 50 వేల 116 విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్ జిల్లెల్ల జగత్ రెడ్డి, దేవస్థాన అధ్యక్షులు పగిడిపాల విష్ణు, ప్రధాన కార్యదర్శి జరుపుల వెంకటేష్, ఉపాధ్యక్షులు కొట్ర వెంకటయ్య, వీర బొమ్ము వెంకటేష్, కాసారం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనకు పట్టం కట్టిన ప్రజలు

- టిపిసిసి ఉపాధ్యక్షుడు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ

ఉప్పునుంతల, ఫిబ్రవరి13 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రజా పాలనకు ప్రజలు పట్టం కట్టారని, మున్సిపాలిటీలో కాంగ్రెస్ జయకేతనం పట్ల మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా మున్సిపాలిటీ తో పాటు జిల్లాలోని కల్వకుర్తి, కొల్లాపూర్‌లలో కాంగ్రెస్ ప్రజా పాలనకు పట్టం కట్టారని, కాంగ్రెస్ పార్టీకి లభించిన విజయం ప్రజల విశ్వాసానికి నిదర్శనం అన్నారు. అభివృద్ధి, పారదర్శకత, సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు పూర్తిస్థాయి మద్దతు పలికారని ఆయన అన్నారు. పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, తాగునీరు, రహదారులు, పారిశుద్ధం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ముందుకు సాగుతామని ఆయన అన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేయడంకాంగ్రెస్ పార్టీ బాధ్యతగా భావిస్తుందని అన్నారు. మున్సిపాలిటీలో ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అడుపాల గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామనాథం తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో తాగునీటి ఎద్దడి నివారణ కోసం కృషి

ఉప్పునుంతల సర్పంచు చింతగాళ్ళ శ్రీనివాసులు

ఉప్పునుంతల బిసి (తూర్పు) కాలనీలో మంచి నీటి బోరు మోటారు ద్వారా మంచినీళ్ల సరఫరా

ఉప్పునుంతల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: గ్రామంలో తాగునీటి ఎద్దడిఏర్పడకుండా ప్రత్యేక కృషి చేస్తానని ఉప్పునుంతల సర్పంచు చింత గాళ్ళ శ్రీనివాసులు తెలిపారు. వచ్చే ఎండా కాలంలో ఎవరు తాగునీటి కోసం ఇబ్బంది పడకుండా టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో ప్రతి ఇంటికి తాగునీరు అందించడమే తమ లక్ష్యమనిఆయన అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల బీసీ కాలనీ (తూర్పు) లోమంచినీటి కోసం బోరు మోటర్ నూతనంగా బిగించడం జరిగింది. గ్రామంలో ప్రజలు ఎక్కడ ఇబ్బందులు ఎదుర్కోకుండా అహర్నిశలు కృషి చేస్తానని, గతంలో ప్రత్యేక అధికారుల పాలన సమయంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే విధంగా ఉందని, ప్రస్తుతంగ్రామంలో తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సర్పంచ్ అన్నారు. కొంతమంది వ్యక్తిగతంగా విమర్శించడం తగదని గతంలో ప్రత్యేక అధికారుల పాలన సమయంలో చేపట్టని అభివృద్ధి పనులు తాను సర్పంచిగా గెలుపొందిన నెల రోజుల్లోనే చేసి చూపడం జరిగిందని అన్నారు. తనను గ్రామప్రజలుఎంతో నమ్మకంతో సర్పంచుగా ఎన్నుకున్నారని, వారిని నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించడమే తమ లక్ష్యమని కొంత మంది గుర్తించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నాకు రాజకీయం చేయడం తెలిసినప్పటికీ ప్రజల కోసం పనిచేయడం తమ లక్ష్యంగాఉన్నానని, అందరికీ అందుబాటులో ఉండి ప్రజలు పిలిస్తే పలికే చింత గాళ్ళ శ్రీనివాసులేనని, నాకు ఎలాంటి స్వార్థం లేదని అందరి సహకారంతో గ్రామాభివృద్ధి కోసం నిస్వార్థంగా పని చేస్తానని హామీ ఇస్తూ ఎవ్వరికీ ఎక్కడ ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే స్పందిస్తానని సర్పంచ్ తెలిపారు. గ్రామంలో ప్రతి ఒక్కరికి తాను వెన్నంటి ఉండి నేనున్నాను అనే భరోసా కల్పిస్తానని హామీ ఇస్తూ వచ్చే ఎండ కాలం సమయంలో తాగునీటి ఎద్దడి నివారించేందుకు కృషి చేస్తానని అన్నారు.

కొల్లాపూర్‌లో హస్తం హవా

కొల్లాపూర్ మున్సిపాలిటీపై జూపల్లి మార్క్

గెలుపొందిన అభ్యర్థులు

కొల్లాపూర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రతిపక్షాల ఊకదంపుడు ఉపన్యాసాలకు ప్రజలు చరమగీతం పాడారు. రాష్ట్రంలో మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో నిజమైంది. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మున్సిపాలిటీలో ఎన్నికల ఫలితాల్లో 19 వార్డులు లెక్కింపు జరగగా, అందులో 16 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజ్ఞయ మోగించారు. ప్రతిపక్ష పార్టీ గా 3 వార్డులను బిఆర్ఎస్ దక్కించుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి కొల్లాపూర్ మున్సిపాలిటీ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పట్టణ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో రెండో వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన విజయలక్ష్మిని ఒక్క ఓటుతో విజయం వరించింది. ఉత్కంఠ భరితంగా సాగిన కౌంటింగ్‌లో రెండుసార్లు ఓట్లు లెక్కించగా విజయం విజయలక్ష్మినీ వరించడం జరిగింది. కాగా పార్టీల వారీగా కాంగ్రెస్ 9212 ఓట్లు, బి ఆర్ఎస్ 5305 ఓట్లు, బిజెపి 896 సాధించాయి. మొత్తం 19 వార్డుల్లో కాంగ్రెస్ 16, బిఆర్ఎస్ 3, ఒక వార్డు కౌన్సిలర్ కూడా బోనీ చెయ్యని స్థితిలో బిజెపి పార్టీ నిలిచింది.

వైభవంగా శివపార్వతుల కళ్యాణం

బాలానగర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: బాలానగర్ మండల పరిధిలోని హేమాజీపూర్ గ్రామంలో సర్పంచ్ వసంత యాదగిరి ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవానికి మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, బిజెపి సీనియర్ నాయకురాలు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బాల త్రిపురసుందరి హాజరయ్యారు. అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో శివాలయ ప్రాంగణంలో భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో ఉప సర్పంచ్ కి విజయ విష్ణు, ఆనంద్, వార్డు సభ్యులు శ్రీశైలం, కమలమ్మ, అనిల్, యాదగిరి, గోపాల్, నరేష్, రామకృష్ణ, గురు స్వామి దామోదర్ రెడ్డి, శివ స్వాములు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దేవరకద్ర జూనియర్ కళాశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

కళాశాల వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

దేవరకద్ర, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: దేవరకద్ర మున్సిపాలిటీలోని జూనియర్ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ఊర్మిళాదేవి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలుపిల్లలలో సృజనాత్మకత, క్రమశిక్షణ, పెంపొందుతాయని, విద్యార్థులు పట్టుదలతో విజయం సాధించి, రాష్ట్ర అభివృద్ధి, దేశఅభివృద్ధికి పాల్పడాలని కోరారు. అదేవిధంగా యువత తప్పుదోవ పడకుండా, చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రమ శిక్షణతో నిలిచిభవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు. వార్షికోత్సవ సందర్భంగా తెలుగు అధ్యాపకురాలు దీపికలత, చరిత్ర అధ్యాపడు ఏ.రాజు, భాను ప్రకాష్ ,అసిస్టెంట్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఊర్మిళాదేవి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

ఉప్పునుంతల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: మండలంలోని వెల్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శుక్రవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. గెజిటెడ్ హెచ్ఎంగా మేఘన, జిల్లా విద్యాశాఖాధికారిగా రాంచరణ్, మండల విద్యా శాఖాధికారి గా గణేష్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల కాంప్లెక్స్ హెచ్ఎం ఆంజనేయులు, వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్, పాఠశాల బృందం పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న సోషల్ వర్కర్

రక్తదానం చేస్తున్న సోషల్ వర్కర్ కిశోర్‌గౌడ్

దేవరకద్ర, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: వెల్కిచర్లకు చెందిన 10 సంవత్సరాల పాపకు బ్లడ్ అవసరం ఉందని డాక్టర్లు చెప్పడంతో, వెంటనే చిన్నారి కుటుంబ సభ్యులు సోను సూద్ ఫౌండేషన్‌కి సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన ఫౌండేషన్ నెంబర్ అయినటువంటి కౌకుంట్ల మండలానికి చెందిన గుమ్ముడాల కిషోర్‌గౌడ్ హాస్పిటల్ కు చేరుకున్నారు. చిన్నారికి బి పాజిటివ్ రక్తం అవసరమని వైద్యులు చెప్పారు. వెంటనే కిషోర్ గౌడ్ స్వచ్ఛందంగా ముందుకొచ్చి బి పాజిటివ్ రక్తం ఇచ్చి, 16వ సారి రక్తదానం చేసి చిన్నారిని కాపాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబ్బు అవసరం ఎప్పుడు వస్తుందో మనకు అందరికీ తెలుసు. ఒకరోజు కాకపోయినా మరొక రోజు చెల్లించవచ్చు. కానీ మనిషి ప్రాణానికి ఏప్పుడు ఏ ఆపద వస్తుందో తెలియదు, దయచేసి అందరూ ఆలోచించి మీ యొక్క బ్లడ్ గ్రూప్ ఏంటో చెక్ చేసుకుని, అత్యవసర పరిస్థితులలో రక్తదానంచేయండి. ఇలాంటి చిన్నారుల ప్రాణాలు కాపాడండి అని కౌకుంట్ల మండలానికి చెందిన కిషోర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సోను సూద్ శివ, మనోహర్ సమాజ సేవక్, ముబారక్ ,సాయికుమార్, మంజునాథ్, శేఖర్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.

ఛైర్మన్ నాలుగు పీఠాలలో రెండు బిఆర్ఎస్ కైవశం

ఒకటి కాంగ్రెస్, ఒకటి ఏ.ఐ.ఎఫ్.బి

గద్వాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: జోగుళాంబ గద్వాల జిల్లాలో గల నాలుగు మున్సిపాలిటీలలో జరిగిన ఎన్నికలలో రెండు బిఆర్ఎస్ పార్టీ ఛైర్మెన్ పీఠాన్ని దక్కించుకుంది. గద్వాల లో 37 వార్డులకు గాను కాంగ్రెస్ 16, బిఆర్ యస్ 12, బీజేపీ 7, ఎం ఐ ఎం 1, ఇండిపెండెంట్‌లు రెండు గెలిచారు. ఛైర్మెన్ పదవికి హంగు అయింది. ఎంపీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఓట్లతో ఛైర్మెన్ పీఠం మలుపు తిరగనుంది. ఐజ మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులు ఉండగా 13 బిఆర్ యస్ అభ్యర్థులుగెలుపొందారు. 7కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. అల్లంపూర్ మున్సిపాలిటీలో 10వార్డు లు ఉండగా 6బిఆర్ ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. 4 వార్డులు కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. వడ్డేపల్లి మున్సిపాలిటీలో 10వార్డులు ఉండగా 8వార్డు లు ఆల్ ఇండియా ఫార్ వర్డ్ బ్లాక్ పార్టీ గెలుపొందింది. ఒకటికాంగ్రెస్, మరొకటి బిఆర్ యస్ గెలుపొందింది. దీంతో 2 మున్సిపాల్టీలు అల్లంపూర్, ఐజ బిఆర్ ఎస్ ఛైర్మెన్ పీఠం ను కైవశం చేసుకుంది. ఆల్ ఇండియా ఫార్ వర్డ్ బ్లాక్ పార్టీ వడ్డేపల్లి మున్సిపాలిటీ ఛైర్మెన్ పీఠం ను దక్కించుకుంది. గద్వాల మున్సిపల్ ఛైర్మెన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ దక్కించుకోనున్నది.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

ప్రజాపాలనకు బ్రహ్మరథం

- ఆశీర్వదించిన ప్రజలకు ధన్యవాదాలు
- వనపర్తి, పెబ్బేరు మున్సిపాలిటీలను మాడల్‌గా తీర్చిద్దితా
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: వనపర్తి మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా వనపర్తి పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని వనపర్తి ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి వనపర్తి నియోజకవర్గంలోని వనపర్తి, పెబ్బేరు మున్సిపాలిటిపై కాంగ్రెస్ జెండాఎగిరేలా చేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మభ్యపెట్టి ఎన్ని మాయ మాటలు చెప్పినా ప్రజలు బిఆర్ఎస్ పార్టీని నమ్మకుండా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజా పాలనలో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని కాంగ్రెస్ పార్టీ ఆదరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. వనపర్తిలోని 33 వార్డులలో 20 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగా, 8 వార్డులలో బిఆర్ఎస్, 2 వార్డులలో బిజేపీ, 1 సిపిఎం దక్కించుకుంది. పెబ్బేరులో 12 వార్డులలో 7 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగా, 5 వార్డులను బిఆర్ఎస్ దక్కించుకుంది.

నారాయణకు నివాళులర్పించిన రాష్ట్ర విద్యా కమిటీ మెంబర్ డా. చారకొండ వెంకటేష్

మక్తల్ టౌన్, ఫిబ్రవరి13 ప్రభాతవార్త: ఇటీవల మక్తల్ పట్టణంలో మరణించిన కీ.శే. గోలపల్లి నారాయణ, రిటైర్డ్ పోస్ట్ మాస్టర్, బహుజన్ సమాజ్ పార్టీ మాజీ అధ్యక్షులు, ఆకస్మిక మరణం గురించి తెలుసుకుని వారి కుమారులు సత్యప్రకాష్ కుటుంబాన్ని రాష్ట్ర విద్యాకమిటీ మెంబర్ డా. చారకొండ వెంకటేష్, సత్య ప్రకాష్, ఏపీవో మక్తల్ వారి ఇంటికి వచ్చి వారితండ్రి మరణం పట్ల ప్రగాఢ సానుభూతినిప్రకటించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

కంసానిపల్లి హైస్కూల్‌లో ఛాత్రోపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు

ఉప్పునుంతల, ఫిబ్రవరి13 ప్రభాతవార్త: మండలంలోని కంసానిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఛాత్రోపాధ్యాయులుగా ఐశ్వర్య, విద్యాశాఖ మంత్రిగా అఖిల, జిల్లా కలెక్టర్ గా విజయ లక్షి్మ, అదనపు కలెక్టర్‌గా పూజ, జిల్లా విద్యాశాఖ అధికారిగా అర్చిత, డిప్యూటీ డిఇఓగా పావని, మండల విద్యాశాఖాధికారి గా ఐశ్వర్య, ఎంపిడిఓగా నారాయణరెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమం విజయవంతంజరిగేందుకు పర్యవేక్షణఅధికారులుగా పాఠశాల ఇంఛార్జిమెడిపూర్‌మల్లికార్జున్, ఉపాధ్యాయబృందం కట్ట మల్లారెడ్డి, భాగ్యరేఖ, మహేశ్వరి, బాలకృష్ణ, కట్ట ప్రభాకర్ రెడ్డి, సలీం లు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ చైర్మన్ అభ్యర్థి సరిత హరినారాయణ భట్టడ్ ఓటమి

నారాయణపేట, ఫిబ్రవరి13 ప్రభాతవార్త: నారాయణపేట పట్టణ కేంద్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 16వ వార్డులో కాంగ్రెస్ చైర్మన్ అభ్యర్థి సరిత హరినారాయణ బట్టడ్ ఓటమి పాలయ్యారు ఆమెపై భారతీయ జనతా పార్టీ అభ్యర్థి అంబికా శ్రీనివాస్ కేవలం 24 ఓట్ల తేడాతో విజయం సాధించారు. తక్కువ మెజారిటీతో వచ్చిన ఈ గెలుపు స్థానికంగా ఆసక్తికరంగా మారింది ఫలితాలు వెల్లడైనవెంటనే బీజేపీ శ్రేణులుసంబరాలు జరుపుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. మరోవైపు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఫలితంపై నిరాశ వ్యక్తం చేశారు మొత్తం మీద చైర్మన్ అభ్యర్థి ఓటమి కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

పంచాయతీ రాజ్ కమిషనర్‌ను కలిసిన ఎన్నారై అడ్వైజర్ బొజ్జ అమరేందర్‌రెడ్డి

ఉప్పునుంతల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ కమీషనర్ దివ్య దేవరాజన్ ఐఎఎస్‌ను శుక్రవారం ఎన్నారై అడ్వైజర్ బొజ్జ అమరేందర్ రెడ్డి కలిశారు. గ్రామాభివృద్ధికి సహకరించాలనిప్రత్యేకంగా ఉప్పరపల్లి గ్రామానికి పంచాయతీరాజ్ శాఖ నుంచి ప్రత్యేకంగా గుర్తించి అధిక నిధులు మంజూరు చేయాలని కోరుతూ వారిని ప్రత్యేకంగా అభినందించారు.

ఐదో వార్డు అభివృద్ధి కృషి

మక్తల్, ఫిబ్రవరి13 ప్రభాతవార్త: ఇటీవల జరిగిన మక్తల్ మున్సిపాలిటీ ఎన్నికలలో 5వ వార్డ్ కౌన్సిలర్ గా కాంగ్రెస్ అభ్యర్థి వెంకటేశ్వర్లు 386 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ప్రజలు ఆశీర్వదించి వెంకటేశ్వర్లను గెలిపించినందుకు సహచర మిత్రులు హర్షం వ్యక్తం చేశారు. మక్తల్ 15 వార్డులలో ఎవరికి రానీ మెజారిటీ తమ మిత్రునికి దక్కడంతో శుక్రవారం ఆయన నివాసంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. 5వ వార్డ్ అభివృద్ధికి పాటుపడి మంచి పేరు

కాంగ్రెస్ విజేతలు వీరే

భూత్పూర్ మున్సిపాలిటీకి ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు

భూత్పూర్,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త: భూత్పూర్ మున్సిపాలిటీలోని పది వార్డులలో ఏడింటిని అధికార పార్టీ కాంగ్రెస్ కైవసం చేసుకుని చైర్మన్ పదవీని చేపట్టనుంది.పదివార్డులకు కాంగ్రెస్ ఏడింటిలో,బీజేపీ రెండింటిలో, బీఆర్ఎస్ ఒకే స్థానానికి పరిమితమైన ఒక స్థానంతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చిం ది.కాగా,ఏడు స్థానాలతో అధికారం చేపట్టనున్న కాంగ్రెస్ పార్టీ నుంచి చైర్మన్‌గా ఎనిమిదో వార్డు అభ్యర్థి బాలకోటి ముడావత్ ఈ నెల 16న జరిగే చైర్మన్ ఎన్నిక అనంతరం పదవీ బాధ్యతులు స్వీకరించనున్నారు.వైస్ చైర్మన్‌గా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ మాతృమూర్తి, పదో వార్డు నుంచి కౌన్సిలర్‌గా రెండోసారి గెలిచిన లిక్కి సూర్యకళను వైస్ చైర్మన్ గా ఎన్నికునే అవకాశమున్నట్లు కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. మున్సిపాలిటీలోని నాలుగు,ఆరు,ఏడు వార్డులు మినహా మిగిలిన అన్ని స్థానాలను అధికార పార్టీ కాంగ్రెస్ హస్తగతం చేసుకుంది.కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లుగా ఒకటోవార్డు నుంచిచైర్మన్ అభ్యర్థి ఎనిమిదోవార్డు నుంచి ఎన్నికైన ముడావత్ బాలకోటి సతీమణి ముడావత్ ముధురి,రెండో వార్డు నుంచి నిమ్మల అన్నపూర్ణ,మూడోవార్డు నుంచి పాల్యావత్ లాల్య,ఐదోవార్డు నుంచి కెండ్యాల పద్మ,ఎనిమిదోవార్డు నుంచి ముడావత్ బాలకోటి,తొమ్మిదోవార్డు నుంచి వి చంద్రకళ,పదోవార్డు నుంచి లిక్కి సూర్యకళ విజేతలుగా నిలిచారు.

భూత్పూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో చక్రం తిప్పిన లిక్కి నవీన్‌గౌడ్

భూత్పూర్,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త: భూత్పూర్ మున్సిపాలిటీ చైర్మన్ పదవీ ఎస్టీ జనరల్‌కు కేటాయించడంతో అంతవరకు ఈ పదవీని ఆశించిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ ఈ పదవీ ఇతరకు దక్కకుండా చేసేందుకు తన వంతు ప్రయత్నాలు చేసి పదివార్డులలో కాంగ్రెస్ విజయానికి ప్రత్యక్షంగాను, పరోక్షంగానో విశేషంగా కృషిచేసి పావులు కదుపుతూ పార్టీ అభ్యర్థుల విజయానికి రేయిం బవళ్లు శ్రమించి పార్టీ విజయానికి పావులు కదిపారు.ఎస్టీఅభ్యర్థుల వేటలో బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ బాలకోటిని ఎంచుకుని ఆదిశగా అడుగేసి ఎమ్మెల్యే జీఎంఆర్ ఆమోదంతో బాలకోటిని ఎమ్మెల్యే జీఎంఆర్, మంత్రుల కాంగ్రెస్‌లో చేరునట్లు విశేషంగా కృషిచేశారు.చివరకు తన పథక రచనతోకాంగ్రెస్‌ను భూత్పూర్ మున్సిపాలిటీలో అగ్రగామిగా నిలిపి భూత్పూర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండానెగురవేయడానికి దోహదం చేశారు.పార్టీ కోసం ఆహర్నిశలు శ్రమించిన నవీన్‌గౌడ్‌కు ఎమ్మెల్యే జీఎంఆర్ ముడా చైర్మన్ పదవీని ఇప్పిస్తానని నవీన్‌గౌడ్ హామీ ఇచ్చారు.త్వరలో జరిగే ముడా చైర్మన్ ఎన్నికలో లిక్కి నవీన్‌గౌడ్ ముడా చైర్మన్ కుర్చీని అలంకరిస్తాడని ఆశిద్దాం.

ఘనంగా జ్యోతిర్ముడి

మహా పడిపూజలో పాల్గొన్న శివస్వాములు

జడ్చర్ల, ఫిబ్రవరి13 ప్రభాతవార్త : జడ్చర్ల భక్త మార్కండేయ దేవాలయంలో ఘనంగా జ్యోతిర్ముడి మరియు ద్వాదశ జ్యోతిర్లింగాల మహా పడిపూజ, శివపార్వతుల కళ్యాణం, శోభాయాత్ర నిర్వహించారు. వివిధ జిల్లాల నుండి శివ స్వాములు అధిక సంఖ్యలో పాల్గొనడంతో పట్టణం శివనామస్మరణంతో మార్మోగింది.కృష్ణయ్యగురుస్వామి ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బాధిమి శివకుమార్, కరకల కృష్ణారెడ్డి, జైపాల్ రెడ్డి గురుస్వామి, మల్లేష్, నరేష్, సాయి, శివ, సురేష్ స్వామి , వార్డు కౌన్సిలర్ గుంటికాడ చైతన్య, పిట్టల మురళి మాజీ మార్కెట్ చైర్మన్, శ్రీరామ్ ఇన్స్పెక్టర్,శివ స్వాములు శ్రీశైలం, నవీన్, కార్తీక్ ప్రజలు వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మక్తల్ మార్పు కోరుకున్నది

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వనున్నామన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీనీ పూర్తిగా విశ్వసించి 16 వార్డులకు గాను ఆరవ ఒక వార్డు వాయిదా పడగా మిగతా 15 వార్డుల్లో 12వార్డులు విజయం సాధించినందుకు గర్వపడుతున్నానని అన్నారు.గత ప్రభు త్వ హయాంలో అభివృద్ధి జరగలేదని తెలుసుకొని ప్రజలు నా మాటలు విశ్వసించి ప్రభుత్వాన్నివిశ్వసించారన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి మక్తల్ మున్సిపాలిటి మక్తల్ బిఆర్ఎస్ కత లేకుండా పోయిందనీ, మహాదేవపమరణం పట్ల గల్లి నుండీ డిల్లి దాకా హడావుడి సృష్టించినా కానీ వాస్తవాన్ని గ్రహించి కాంగ్రెస్ పార్టీని నమ్మరని తెలియజేశారు. మున్సిపాలిటీ చైర్మెన్ బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందనీ తెలిపారు.

కానిస్టేబుల్..టు కార్పొరేటర్

(మొదటి పేజీ తరువాయి)

ఈ ఫలితం మరోసారి నిరూపించింది. కానిస్టేబుల్ ఉద్యోగానికి రాజీ నామా చేసి ప్రజా సేవలోకి అడుగుపెట్టిన రమేష్ బాబు,గత ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిఓటమిని చవిచూశారు.అయితే ఓటమిని నిరుత్సాహంగా కాకుండాపాఠంగా తీసుకుని, ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. అదే ఆయన విజయా నికి బలమైన పునాది అయింది. స్థానిక యువకుడిగా, అందుబాటులో ఉండే నాయకుడిగా గుర్తింపు పొందిన రమేష్ బాబు పాదయాత్రలు, ఇంటింటి ప్రచారం, ప్రజల సమస్యలపై స్పందనతో విశ్వాసాన్ని సంపా దించారు. కాలనీల్లో నీటి సమస్యలు, డ్రైనేజీ ఇబ్బందులు, రోడ్ల మరమ్మ తులు వంటి అంశాలపై చురుకైన స్పందన చూపుతూ ప్రజలతో అనుబంధాన్ని పెంచుకున్నారు.

ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

దేవరకద్ర, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: దేవరకద్ర మున్సిపాలిటీలోని జూనియర్ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ఊర్మిళాదేవి మాట్లాడుతూ ఇలాం టి కార్యక్రమాలుపిల్లలలో సృజనాత్మకత, క్రమశిక్షణ, పెంపొం దుతాయని, విద్యార్థులు పట్టుదలతో విజయం సాధించి, రాష్ట్ర అభివృద్ధి, దేశఅభివృద్ధికి పాల్పడాలని కోరారు.అదేవిధంగా యువత తప్పుదోవ పడకుండా, చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రమ శిక్షణతో నిలిచిభవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచిం చారు. వార్షికోత్సవ సందర్భంగా తెలుగు అధ్యాపకురాలు దీపిక లత, చరిత్ర అధ్యాపడు ఏ.రాజు,భాను ప్రకాష్ ,అసిస్టెంట్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఊర్మిళాదేవి, ఉపాధ్యాయ

అభివృద్ధికి పట్టం

- కార్పొరేటర్లు అంకితభావంతో పని చేయాలి
- ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సాగాలి
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పడిన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లోనే కాంగ్రెస్ పార్టీకి అఖండ మెజారిటీతో ప్రజలు ఆశీర్వదించడం, కాంగ్రెస్ పార్టీపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అలాగే స్థానికంగా ఎమ్మెల్యేగా తాను తీసుకున్న అభివృద్ధి చర్యలను గుర్తించి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారని తెలిపారు. ఇది పార్టీపై ప్రజల నమ్మకానికి, పారదర్శక పాలనపై ఉన్న ఆశలకు ప్రతీక అని పేర్కొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పడిన తరువాత జరిగిన ఈ తొలి ఎన్నికల్లో సామాజిక న్యాయం పాటిస్తూ, అన్ని వర్గాలకు ప్రాధాన్యం ఇస్తూ అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. అందరి సమన్వయంతో, కార్యకర్తల కృషితో సాధించిన విజయం అన్నారు.ఇంతటి భారీ విజయాన్ని అందించిన మహబూబ్ నగర్ ప్రజలకు ఎమ్మెల్యే హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కొత్త నాయకత్వాన్ని కూడా ప్రజలు స్వాగతించారని పేర్కొన్నారు. కార్పొరేటర్లుగా గెలుపొందిన కార్పొరేటర్లు ప్రతినిధులు ప్రజా సేవకు అంకితభావంతో పనిచేసి, తమ డివిజన్ల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. నగరాన్ని రాష్ట్రంలో ఆదర్శ మున్సిపల్ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అంతకుముందు బాణాసంచా కాల్చి విజయోత్సవ వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, సీనియర్ నాయకులు వినోద్ కుమార్, దుష్యంత్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు సత్తూరు చంద్రకుమార్ గౌడ్, 11వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, నాయకులు అబ్దుల్ హక్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ క్యాంపు కార్యాలయం వద్ద సంబురాలు, పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

కట్టుదిట్టంగా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణ

గద్వాల ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో కట్టుదిట్టంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం గద్వాల మున్సిపాలిటీకి సంబంధించిన కౌంటింగ్ కేంద్రంగా గోనుపాడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఎంపిక చేయడంతో ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అక్కడ పర్యవేక్షించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమును తెరచి బ్యాలెట్ బాక్స్‌ను నిర్దేశిత కౌంటింగ్ హాల్స్కు తరలించారు. కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు తమకు కేటాయించిన వార్డుల వారీగా ఆయా వార్డులకు పోటీ చేయు అభ్యర్థుల, ఏజెంట్ల సమక్షంలో మొదట పోస్టల్ బ్యాలెట్స్ లెక్కించారు. అనంతరం సాధారణ బ్యాలెట్ పేపర్స్ కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించారు. కలెక్టర్, ఎస్పీతోపాటు ఎన్నికల జనరల్ పరిశీలకులు చంద్రశేఖర్ రెడ్డి, అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్ని హాల్స్ ను పలుమార్లు తిరుగుతూ కౌంటింగ్ ను పరిశీలించారు. ప్రతి వార్డులో పోలింగ్ స్టేషన్ల వారీగా వచ్చిన బ్యాలెట్ పేపర్లను మొదట 25 చొప్పున కట్టలు కట్టి ఉంచారు. అనంతరం ఆయా అభ్యర్థుల వారీగా ఓట్ల లెక్కింపు చేపట్టారు. 1000 ఓట్లకు ఒక రౌండుగా పేర్కొంటూ రెండు రౌండ్లలో అన్ని వార్డుల బ్యాలెట్ పేపర్స్ లెక్కింపు పూర్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బి. ఎం. సంతోష్ మాట్లాడుతూ గద్వాల మున్సిపాలిటీకి సంబంధించి 37 వార్డుల బ్యాలెట్ బాక్స్ లను లెక్కించేందుకు ఆరు హాల్స్ ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బ్యాలెట్ పేపర్స్ లెక్కించేందుకు వార్డుకు ఒక్కో టేబుల్ చొప్పున 37 టేబుల్స్, ఇతర కౌంటింగ్ సామాగ్రిని అందుబాటులో ఉంచామన్నారు. కౌంటింగ్ ప్రక్రియను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా చేసినట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, పటిష్ట పోలీసు బందోబస్తు నియమించినట్లు పేర్కొన్నారు. లెక్కింపు పూర్తయ్యాక కలెక్టర్ బి. ఎం. సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు, ఎన్నికల జనరల్ పరిశీలకులు చంద్రశేఖర్ రెడ్డి, అదనపు కలెక్టర్ నర్సింగరావు సమక్షంలో పలువురు గెలుపొందిన అభ్యర్థులకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు ఎన్నికైనట్లు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, ఇతర ఎన్నికల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

భాస్కర్ రెడ్డిని పరామర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్

జడ్చర్ల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: జడ్చర్ల మాజీ వార్డ్ మెంబర్ కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకుడు భాస్కర్ రెడ్డి అస్వస్థకు గురై ప్రథమ చికిత్స కొరకు మహబూబ్‌నగర్‌లోని హాస్పిటల్లో చేరారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత, కౌన్సిలర్ చైతన్య చౌహాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోనేటి నరసింహులు, గుండు వెంకటయ్య,ఎస్సీ సెల్ అధ్యక్షులు యాదయ్య, కృష్ణారావు తదితరులు వెళ్లి వారినిపరామర్శించారు. వారు త్వరగా కోలుకోవాలని వారి ఆరోగ్యం తొందరగా కుదుటపడాలని భాస్కర్ రెడ్డి కు మనోధైర్యాన్ని కల్పించారు.

కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రత కట్టుదిట్టం

మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా భారీ బందోబస్తు

నిరంతరం పర్యవేక్షించిన మహబూబ్ నగర్ ఎస్పీ డి.జానకి

పోలీసు నిఘా నీడలో పాలమూరు విశ్వవిద్యాలయం

కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లును పర్యవేక్షిస్తున్న ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు దేవరకద్ర భూత్పూర్ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పాలమూరు విశ్వవిద్యాలయంలో కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే.ఈ క్రమంలో పాలమూరు విశ్వవిద్యాలయం మొత్తం మూడు అంచల భద్రత వ్యవస్థల నడుమ పోలీసు నిఘా నీడలో ఉంచారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్, భూత్పూర్ మున్సిపాలిటీ,దేవరకద్ర మున్సిపాలిటీలకు సంబంధించిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమం సందర్భంగా జిల్లా ఎసీ డి.జానకి భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా పాలమూరు యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాట్లు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, ప్రవేశ-నిష్క్రమణ మార్గాలు, బారికేడింగ్, స్ట్రాంగ్ రూమ్ భద్రత, నిషేధాజ్ఞల అమలు తదితర అంశాలను సమీక్షించారు. ఓట్లలెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా తగిన సంఖ్యలో పోలీసు బలగాలను మోహరింపజేసినట్లు తెలిపారు.మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ అత్యంత కీలకమైన దశ. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు శాఖ అన్ని విధాలుగా అప్రమత్తంగాఉంది.కౌంటింగ్ కేంద్రాలపరిసరప్రాంతాల్లో నిషేధాజ్ఞలు అమలులో ఉన్నాయి. అనుమతి ఉన్న అధికార ప్రతినిధులు మరియు సిబ్బంది మాత్రమేకేంద్రంలోకి అనుమతించబడతారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి.ప్రజలు, రాజకీయ పార్టీలుమరియు అభ్యర్థులు పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని మనవి చేస్తున్నాము.అని జిల్లా ఎస్పీ తెలిపారు.జిల్లా వ్యా ప్తంగా అన్ని కౌంటింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలు, సివిల్ మరియు రిజర్వ్ సిబ్బందిని మోహరింపజేసి పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎస్పీ వెంట అదనపు ఎస్పీలు,సిఐలు, ఎస్సైలు ఉన్నారు.

గెలుపొందిన అభ్యర్థులు

హస్తం హవా..

(మొదటి పేజీ తరువాయి)

16 వార్డుల్లో 16 వార్డులు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం విశేషం. మహబూబ్‌నగర్ జిల్లాలోని రెండు మున్సిపాలిటీలు ఒక కార్పొరేషన్ స్థానాలకు భూత్పూర్ దేవరకద్ర మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకోగా మహబూబ్‌నగర్ కార్పొరేషన్ లో మ్యాజిక్ ఫిగర్ కు ఒక్క స్థానంలో కాంగ్రెస్ పార్టీ నిలిచిపోయింది. ఇండిపెండెంట్ అభ్యర్థులు లేదా ఎంఐఎం పార్టీతో పొత్తు పెట్టుకుని మేయర్ పీఠం సాధించే అవకాశం ఉన్నట్టు తెలుస్తుంది.